PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 178 | 10 శనివారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు: మంత్రి పార్థసారథి

- స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
- ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- 34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. దీంతో ప్రస్తుతానికి స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ కోటాను అమలు చేసేందుకు చట్టపరమైన ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తీర్పు నేపథ్యంలో మంత్రి కొలుసు పార్థసారథి స్పందిస్తూ, తమ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరంగా ముందుకెళ్లాలని సుప్రీంకోర్టు చెప్పింది. రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పలేదు. త్వరలోనే బీసీ గణన పూర్తి చేసి, దానికి ఆమోదం పొంది రిజర్వేషన్లు కల్పిస్తాం. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోతాయి" అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వైసీపీపై మంత్రి విమర్శలు చేశారు. చట్టపరంగా ఇబ్బందులు ఎదురైనా, తెలుగుదేశం పార్టీ పరంగా బీసీలకు సముచిత రాజకీయ అవకాశాలు కల్పిస్తామని పార్థసారథి హామీ ఇచ్చారు.

# స్పందన..!

- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటరాదన్న హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు
- కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా బీసీలకు అండగా ఉంటామన్న చంద్రబాబు



స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఈరోజు కొట్టివేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదంటూ గతంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా సమర్థించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి మొత్తం కోటా 50 శాతం మించకూడదన్న నిబంధనను హైకోర్టు గుర్తుచేయడం సమంజసమేనని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. న్యాయస్థానాల తీర్పులు ఎలా ఉన్నప్పటికీ, తమ కూటమి ప్రభుత్వం బీసీలకు పూర్తిస్థాయిలో రాజకీయంగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం...

- నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు.. యోగి సర్కారు కీలక నిర్ణయం!
- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
- విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు.

...మిగతా 2 లో...





## సీజేపీ నిరసన.. ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత: సుప్రీంకోర్టు ఏమన్నదంటే?

- సీజేపీ నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో కఠిన ఆంక్షలు
- మెట్రో, రైళ్లను నిలిపివేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఈగను చంపడానికి సుత్తి వాడలేరంటూ కేంద్రానికి చురక
- ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని సూచనం

ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనల నేపథ్యంలో మెట్రో, రైలు సర్వీసులపై విధించిన కఠిన ఆంక్షల పట్ల సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఈగను చంపడానికి సుత్తిని ఉపయోగించలేరు కదా" అంటూ ధర్మాసనం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. నిరసనల సాకుతో ప్రజా రవాణాను పూర్తిగా స్తంభింపజేయడం సరైన చర్య కాదని స్పష్టం చేస్తూ, ఈ ఆంక్షలను తక్షణమే పునఃసమీక్షించాలని ఆదేశించింది. సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ, "అన్ని రైళ్లను రద్దు చేశారు, మెట్రో స్టేషన్లను మూసివేశారు.

...మిగతా 2 లో...



## అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!

- ట్యాంక్‌బండ్, చెరువులు, పార్కుల వద్ద కేక్ కటింగ్‌లు చేయొద్దని సూచన
- ట్యాంక్‌బండ్ ప్రమాదంలో చిన్నారి, ఆమె బంధువు మృతి
- రోడ్లపై వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిక
- ఇళ్లలో లేదా సురక్షిత ప్రదేశాల్లోనే పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాలని సూచన
- ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిషేధించినట్లు తెలిపిన పోలీస్ కమిషనర్

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవా సులకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ తో పాటు నగరంలోని ప్రధాన రహ దారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధ రాత్రి కేక్ కటింగ్‌లు చేయొద్దని స్పష్టం చేశారు.

## లంచం కేసులో పినరయి విజయన్‌కు షాక్.. ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశం

- కుమార్తె వీణా, మాజీ మంత్రి రియాజ్‌పైనా కేసు నమోదు చేయాలని సూచన
- సీఎంఆర్ఎల్ నుంచి రూ.2.78 కోట్ల చెల్లింపులపై ఆరోపణలు
- ఎక్సాలోజిక్ సొల్యూషన్స్‌కు చెల్లింపులపై ఈడీ దర్యాప్తు
- దుబాయ్ నిధుల బదిలీలకు సంబంధించిన నోట్లు స్వాధీనం చేసుకున్న ఈడీ
- ఆరోపణలను ఖండించిన మహమ్మద్ రియాజ్

## విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొననున్నారు. అక్టోబర్ 14వ తేదీన ఆమె దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సుమారు 20 లక్షల నుంచి 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచ ధర గల దర్శన టికెట్లను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ఉచిత దర్శనంతో పాటు, త్వరితగతిన దర్శనం కోరుకునే వారి కోసం రూ.1000 ప్రత్యేక శీఘ్రదర్శనం టికెట్‌ను వం కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉదయం 6 నుంచి 8 గంటల వరకు మాత్రమే ప్రోటోకాల్, వీఐపీ దర్శనాలకు సమయం కేటాయించినట్లు ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. రద్దీని బట్టి సాయంత్రం వేళ కూడా వీఐపీ దర్శనాలకు మరో స్లాట్ కేటాయించే అవకాశం ఉందని వివరించారు. భక్తుల కోసం భారీ క్యూ కాంప్లెక్స్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.

## అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా.. భద్రతా వలయంలో ఢిల్లీ!

- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
- జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు ఎ చేశారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పూర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రజాసీమ

# మంత్రులకు ఆహ్వానం.

(ప్రజా సీమ )

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని పోతుల కుమార్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ నెల 11 నుండి కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ హైదరాబాద్లో ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మల్యాల రామ్ చంద్రం గౌడ్, గట్టు ఆకాష్,పెండ్యాల అజయ్, నల్లవెల్లి ఈశ్వర్ వెంగలి అవినాష్ గౌడ్ అఖిల్ తదితరులు ఉన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ, దాండియా ఉత్సవాలు

(ప్రజా సీమ )

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ, దాండియా ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, పూల ప్రాముఖ్యతకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దాండియా నృత్యం స్నేహభావాన్ని పెంపొందించి, సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, దాండియా నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## సూర్యనగర్‌లో చెత్త తొలగింపు.. రోడ్డు వెడల్పు

(ప్రజా సీమ )

సీతారాంపూర్ 23వ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ 4/గూలో శుభం గార్డెన్ కింద రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ తొలగింపజేసి, రోడ్డును వెడల్పు చేయించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన పరిసరాలు, సౌకర్యవంతమైన రహదారులు కల్పించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా పనులతో మార్పు చూపిస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.



# రెండు రోజుల పాటు పత్తి మార్కెట్ యార్డుకు సెలవు..

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి సప్న సధానందం..

(ప్రజా సీమ )

.సమస్త రైతు సోదరులకు, అడ్తి, పత్తి ఖరీదు వ్యాపారస్తులకు, గుమస్తాలకు, హమాలీ, దడవాయి, కార్మిక సోదరులకు, ట్రాక్టర్, ట్రాలీ డ్రైవర్లకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ శ్రీమతి స్వప్న సదానందం ఒక ప్రకటనలో తెలుపుతూ, తేదీ 10-10-26 శనివారం రోజున అమావాస్య సందర్భంగా మార్కెట్కు సెలవు తేదీ 11-10-26 ఆదివారం రోజున సాధారణ సెలవు, మార్కెట్ యార్డుకు రెండు రోజుల సెలవు ఉన్నందున వారి ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ కు తీసుకురావద్దని తిరిగి 12 10 26 సోమవారం రోజున మార్కెట్ పుణప్రారంభం అయి కొనుగోలు జరుగుతుందని రైతు సోదరులు గమనించి రైతులు ఎవరు కూడా ఇబ్బందులు కాకూడదని ముందస్తు ప్రకటనగా విలేకరుల సమావేశంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సధానందం తెలిపారు..




# లంచం కేసులో పినరయి విజయన్‌కు షాక్.. ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లంచం ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయనతో పాటు కుమార్తె వీణా టీ, ఆమె భర్త, మాజీ మంత్రి పీఏ మహమ్మద్ రియాజ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేరళం హైకోర్టు ఆదేశించింది. 'కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్' (సీఎంఆర్ఎల్) సంస్థకు సంబంధించిన ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ పరిణామం చోటుచేసుకుంది.జస్టిస్ ఏ.బదరుద్దీన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాది కేఎం షాజహాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఆరోపణలపై ప్రాథమిక విచారణతో సరిపెట్టకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరిన అభ్యర్థనను అంగీకరించింది.ఈడీ నివేదిక ప్రకారం.. కేరళంకు చెందిన సీఎంఆర్ఎల్ సంస్థ వీణా టీకి చెందిన ఎక్సాలోజిక్ సొల్యూషన్స్ కంపెనీకి రూ.2.78 కోట్లను చెల్లించింది. ఐటీ కన్సల్టెన్సీ సేవలకు చెల్లింపులుగా చూపించిన ఈ మొత్తాలు మోసపూరిత చెల్లింపులని ఈడీ ఆరోపించింది. జూన్‌లో తిరువనంతపురంలో వీణా నివసిస్తున్న అద్దె ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. అనంతరం ఆమెను ప్రశ్నించింది.ఆగస్టులో విడుదల చేసిన ప్రకటనలో, వీణాకు సంబంధించిన సోదాల సమయంలో దుబాయ్‌కు నిధుల బదిలీల వివరాలున్న కొన్ని చేతిరాత నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది.అయితే, ఈ ఆరోపణలను మహమ్మద్ రియాజ్ ఖండించారు. తనపై వచ్చిన ఆరోపణలు కల్పితమని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చేస్తున్నారని గత నెలలో పేర్కొన్నారు. ఈడీ కేసును న్యాయపరంగా, రాజకీయంగా ఎదుర్కొంటామని చెప్పారు. ఈడీ విచారణలో వీణా ఆరోపణలను అంగీకరించారంటూ వచ్చిన వార్తలను కూడా ఆయన తోసిపుచ్చారు. అవి పూర్తిగా అబద్ధమని వ్యాఖ్యానించారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లే మా లక్ష్యం: కాగిత కృష్ణప్రసాద్

మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని వైసీపీ అడ్డుకుంటోందని పెనమలూరు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆరోపించారు. కోర్టుల్లో కేసులు వేయిస్తూ బీసీలకు న్యాయం జరగకుండా వైసీపీ కుట్ర చేస్తోందని విమర్శించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కట్టుబడి ఉందని కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఆ తర్వాత చంద్రబాబు దానిని 34 శాతానికి పెంచి వారి అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అదే 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు సిద్ధమవుతుంటే, బీసీల సంక్షేమం ఇష్టం లేని వైసీపీ నాయకులు న్యాయస్థానాలను ఆశ్రయించి అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు వంటి బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వేధించారని కృష్ణప్రసాద్ విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలోనూ రెండు పార్టీల వైఖరిలో స్పష్టమైన వ్యత్యాసం ఉందన్నారు. గతంలో హైకోర్టు ప్రతికూల తీర్పు ఇచ్చినప్పుడు వైసీపీ ప్రభుత్వం కేవలం 24 శాతం రిజర్వేషన్లకే పరిమితమైందని, కానీ కూటమి ప్రభుత్వం మాత్రం 34 శాతం రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని వివరించారు.బీసీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని ఆయన తెలిపారు. గౌడ సామాజిక వర్గానికి ఇచ్చిన హామీ మేరకు మద్యం దుకాణాలు, బార్ల కేటాయింపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు రూ. 25 వేల ఆర్థిక సాయంతో పాటు గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా చెల్లిస్తున్నామని చెప్పారు. మత్స్యకారులకు వేట నిషేధ భృతిని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచినట్లు వెల్లడించారు. బీసీలను ఉన్నత పదవుల్లో నిలబెట్టడమే టీడీపీ విధానమని, విద్యార్థి దశ నుంచే చంద్రబాబు బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పుపై చంద్రబాబు స్పందన..!

మొదటిపేజీ తరువాయి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పార్టీ తరఫున అధిక శాతం సీట్లు కేటాయించి, వారి రాజకీయ ప్రాధాన్యాన్ని కాపాడతామని స్పష్టం చేశారు. బీసీలకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కడాన్ని వైసీపీ సహించలేకపోయిందని చంద్రబాబు ఆరోపించారు. అందుకే కోర్టులకు వెళ్లి, బీసీల రాజకీయ వాటాను అడ్డుకునేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీల కోటాను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించడం వల్ల బీసీలు సుమారు 16,800 పదవులు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు.

## స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర: మంత్రి కొల్లు రవీంద్ర

మొదటిపేజీ తరువాయి

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పునాది వేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని 34 శాతానికి పెంచి వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేశారని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు. అయితే, గత ప్రభుత్వం కుట్రపూరితంగా కోర్టుల ద్వారా ఈ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు రాజ్యాంగబద్ధమైన పదవులను కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల హామీ మేరకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో తీర్మానం చేశామని, దీనిపై ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని బీసీ కమిషన్ నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందనుందని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినందున 16వ ఆర్థిక సంఘం నిధులు సాధించాలంటే ఎన్నికల నిర్వహణ తప్పనిసరని, ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుంటే.. ఓటమి భయంతో వైసీపీ మరోసారి కోర్టులను ఆశ్రయించి ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రూ.12,500 కోట్లు రాకుండా అడ్డుకోవడమే వారి దురుద్దేశమని విమర్శించారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ వ్యవస్థ సర్వనాశనమైందని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్నారని, జగన్ పాలనలో తోట చంద్రయ్య, నందం సుబ్బయ్య వంటి బీసీ నేతల హత్యలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు కల్లబొల్లి మాటలతో బీసీలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, వారి నాటకాలను బీసీ సోదరులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మరని హితవు పలికారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయిస్తోందని, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు వంటి హామీలను నెరవేరుస్తోందని వివరించారు. చట్టపరంగా అన్ని అడ్డంకులను అధిగమించి బీసీలకు న్యాయం చేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నికలు నిర్వహించి తీరుతామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం...

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు.2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు.జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

# సీజేపీ నిరసన.. ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత: సుప్రీంకోర్టు ఏమన్నదంటే?

మొదటిపేజీ తరువాయి

ఇది శాంతియుత నిరసన అయినప్పటికీ, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితిని కల్పించారు. అసలు దేశంలో ఏం జరుగుతోంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేసింది. "యువకులు, వృద్ధులు నిత్యం ప్రయాణిస్తుంటారు. గుర్గావ్, నోయిడా వంటి ప్రాంతాల నుంచి వేలాది మంది జీవనోపాధి కోసం ఢిల్లీకి వస్తుంటారు. అందరికీ సొంత వాహనాలు ఉండవు కాబట్టి, వారి ప్రయోజనాల గురించి ఆలోచించాలి" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. నియంత్రణకు, పూర్తిగా నిలిపివేయడానికి మధ్య వ్యత్యాసం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది.భద్రతా చర్యలు తీసుకునే హక్కు అధికారులకు ఉన్నప్పటికీ, దాని కోసం ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేయడం తగదని స్పష్టం చేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, గత జులైలో జరిగిన సీజేపీ నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రస్తావించారు. అయితే, ప్రభుత్వంతో చర్చించి తగిన రీతిలో చర్యలు తీసుకుంటామని ఆయన కోర్టుకు హామీ ఇచ్చారు. శనివారం జరగనున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను మూసివేయడంతో పాటు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, సుప్రీంకోర్టు జోక్యంతో మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించవచ్చని, కానీ సేవలను పూర్తిగా నిలిపివేయవద్దని ఆదేశించింది. రహదారుల మూసివేత నిర్ణయాన్ని కూడా పునఃసమీక్షించాలని సూచించింది.

### నేటి రాత్రి నుంచి మెట్రో స్టేషన్ల మూసివేత

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన కార్యక్రమం నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో కఠిన భద్రతా ఆంక్షలు విధించారు. శనివారం జంతర్ మంతర్ వద్ద జరగనున్న ఆందోళన దృష్ట్యా, నేటి రాత్రి 9 గంటల నుంచి 57 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయనున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని, "ఓట్ల దొంగతనం" జరిగిందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో నిరసనకారులు పెద్ద సంఖ్యలో సున్నిత ప్రాంతాలకు చేరుకునే అవకాశం ఉందని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా మెట్రో స్టేషన్లను మూసివేయాలని, అవసరమైతే రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించాలని పోలీసు శాఖ డీఎంఆర్‌సీని కోరింది.పోలీసుల అభ్యర్థన మేరకు డీఎంఆర్‌సీ ఈ నిర్ణయం తీసుకుంది. రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, జన్‌పథ్, న్యూఢిల్లీ, మండీ హౌస్, ఐటీఓ, సుప్రీం కోర్ట్, కశ్మీరీ గేట్, కరోల్ బాగ్, హౌజ్ ఖాస్, లాజ్‌పత్ నగర్, షాహదరా, రిఠాలా, రోహిణి వంటి కీలక స్టేషన్లతో పాటు మొత్తం 57 స్టేషన్లలో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. అయితే, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ మినహా మిగతా స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి

సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి, ఆమె బంధువు ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి పుట్టినరోజు వేడుకల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని సజ్జనార్ తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌లో ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని, సంబంధిత ప్రభుత్వ శాఖలతోనూ సమీక్ష నిర్వహించామని వెల్లడించారు.అర్ధరాత్రి వేళ రోడ్లపై పాదచారుల రాకపోకలు తక్కువగా ఉండటంతో వాహనాలు వేగంగా వెళుతుంటాయని సజ్జనార్ హెచ్చరించారు. అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటబెట్టుకుని రోడ్ల మధ్యకు రావడం ప్రమాదకరమన్నారు. పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఇంట్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని సూచించారు.ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిర్వహించడంపై ఇప్పటికే జీహెచ్ఎంసీ నిషేధాజ్ఞలు ఉన్నాయని గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, వేడుకల కోసం అక్కడికి వచ్చే వారిని వెనక్కి పంపిస్తున్నా, మళ్లీ అర్ధరాత్రి వేడుకలకు వస్తుండటంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు. క్షణకాలపు ఆనందం కోసం విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, ఇకపై ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో అర్ధరాత్రి వేడుకలు నిర్వహించవద్దని నగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

# కురుమ యువసేన యూత్‌కు టీషర్టుల పంపిణీ:సర్పంచ్ మోహిజ్:

(ప్రజా సీమ )

రామడుగు మండల కేంద్రంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలలో సందర్భంగా రామడుగు గ్రామ సర్పంచ్ మహమ్మద్ మోహిజ్ కురుమ యువసేన యూత్ సభ్యులకు శుక్రవారం టీ షర్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కురుమ యువసేన యూత్ సభ్యులు సర్పంచ్ మోహిజ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మున్ముందు కూడా ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని మన గ్రామ సర్పంచ్ మహమ్మద్ మోహిజ్ వారి కుటుంబ సభ్యుల పై దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కురుమ యువసేన యూత్ సభ్యులు పేర్కొన్నారు.

ప్రజాసీమ

# దుర్గమ్మ నవరాత్రులంటే సింగరేణి అధికారులకు, యూనియన్ నేతలకు ఇంత అలుసా...?

అమ్మవారి ఆలయం అపరిశుభ్రం.. ఏర్పాట్లు శూన్యం.. బాధ్యత వహించేదెవరు...?

పైలట్ కాలనీ సివిల్ వన్ జూరా దేవాలయం వద్ద దుమ్ము, ధూళి.. అయినా స్పందించని సివిల్ విభాగం...!

కార్మికుల సమస్యలపై పైరవీలకు చూపే శ్రద్ధ.. అమ్మవారి ఉత్సవాలపై ఎందుకు లేదు...?

గుడి కమిటీ సభ్యులు, యూనియన్ నేతలు ఏం చేస్తున్నట్లు...?

డీజీఎం ఎక్కడ...? ఏరియా జీఎం ఎందుకు స్పందించడం లేదు...?

(ప్రజా సీమ )

దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తున్నా.. ఆలయ పరిసరాల్లో కనీస ఏర్పాట్లు కనిపించకపోవడం సింగరేణి అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమా? అమ్మవారి ఉత్సవాల విషయంలో ఇంత నిర్లక్ష్యమా? అంటూ మణుగూరు ప్రజలు, కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైలట్ కాలనీలోని సివిల్ వన్ సమీపంలో ఉన్న జూరా రోడ్డు దుర్గమ్మ దేవాలయం చుట్టూ దుమ్ము, ధూళి, అపరిశుభ్రత నెలకొన్నా.. ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత వర్గాలు ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

### ఉత్సవాలకు సమయం దగ్గరపడుతున్నా.. ఏర్పాట్లు ఎక్కడ...?

దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తాచెదారం తొలగించడం, దుమ్ము ధూళిని నియంత్రించడం, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం కనీస బాధ్యత. అయితే ఉత్సవాల సమయం దగ్గరపడుతున్నప్పటికీ సంబంధిత ప్రాంతంలో తగిన ఏర్పాట్లు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా సకాలంలో చేపట్టలేకపోతే.. సింగరేణి సివిల్ విభాగం పనితీరును ఎలా అర్థం చేసుకోవాలని వారు నిలదీస్తున్నారు. సివిల్ విభాగం డీజీఎం, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ ఇప్పటికైనా ఈ పరిస్థితిపై దృష్టి సారిస్తారా? లేక ఉత్సవాలు ప్రారంభమైన తర్వాత హడావుడి చేస్తారా? అని ప్రశ్నిస్తున్నారు.

### పైరవీలపై ఉన్న శ్రద్ధ.. అమ్మవారి ఉత్సవాలపై ఎందుకు లేదు...?

సింగరేణి కార్మికుల నుంచి వినిపిస్తున్న మరో ప్రధాన విమర్శ యూనియన్ నాయకుల వ్యవహారశైలిపై ఉంది. కార్మికుల వ్యక్తిగత పనులు, పైరవీల విషయంలో చురుగ్గా వ్యవహరిస్తున్న నాయకులు.. పైలట్ కాలనీ సివిల్ వన్ దుర్గమ్మ ఆలయ పరిసరాల పరిశుభ్రత, నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల విషయంలో మాత్రం ఎందుకు ముందుకు రావడం లేదని కార్మికులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. పైరవీల కోసం అధికారుల చుట్టూ తిరిగే నాయకులకు.. అమ్మవారి ఆలయం చుట్టూ ఉన్న అపరిశుభ్రత ఎందుకు కనిపించడం లేదు? ప్రజల భక్తి, విశ్వాసాలకు సంబంధించిన కార్యక్రమాల విషయంలో చొరవ చూపాల్సిన బాధ్యత లేదా? అని పలువురు కార్మికులు ప్రశ్నిస్తున్నారు.అదేవిధంగా ఆలయ నిర్వహణకు సంబంధించిన గుడి కమిటీ సభ్యులు సైతం ఇప్పటివరకు ఏర్పాట్లపై చొరవ చూపలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు, యూనియన్ నాయకులు, సంబంధిత అధికారులు సమన్వయంతో




వ్యవహరించి ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### కాంట్రాక్టు పనులపై దృష్టి.. ప్రజా అవసరాలపై నిర్లక్ష్యమా...?

సింగరేణి పరిధిలో కాంట్రాక్టు పనులు, ఇతర పరిపాలనా వ్యవహారాలపై చూపుతున్న శ్రద్ధను కాలనీల పరిశుభ్రత, ప్రజా సౌకర్యాలు, దేవాలయ పరిసరాల నిర్వహణపైనా చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.కాంట్రాక్టు పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయంటూ ఎవరైనా ఆరోపణలు చేస్తే, వాటిపై సంబంధిత అధికారులు వాస్తవాలను వెల్లడించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అయితే ఆధారాలు లేకుండా ఆరోపణలను వాస్తవాలుగా పరిగణించలేమని, సంబంధిత అధికారులు స్పందించి పరిస్థితిని వివరించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజలకు అవసరమైన పనులు పక్కనపెట్టి.. ఇతర వ్యవహారాలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలకు సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### డీజీఎం, ఏరియా జీఎం ఇప్పటికైనా మేల్కొంటారా...?

దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని మణుగూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆలయ పరిసరాలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయడంతోపాటు, ఐకల్పించాలని కోరుతున్నారు.సివిల్ విభాగం అధికారులు, ఏరియా యాజమాన్యం, గుడి కమిటీ సభ్యులు, యూనియన్ నాయకులు పరస్పర సమన్వయంతో బాధ్యతలు నిర్వర్తించాలని సూచిస్తున్నారు.అమ్మవారి ఉత్సవాల కోసం కూడా ప్రజలు అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాల్సిందేనా? కార్మికుల సమస్యలపై గొంతెత్తే నాయకులు ప్రజా ఆధ్యాత్మిక కార్యక్రమాల విషయంలోనూ స్పందించరా...? బాధ్యత వహించాల్సిన అధికారులు, కమిటీ సభ్యులు ఎప్పటికి మేల్కొంటారు...? అనేది ఇప్పుడు మణుగూరులో చర్చనీయాంశంగా మారింది.

### ప్రజల డిమాండ్ ఒక్కటే...!

ఉత్సవాలు ప్రారంభమయ్యేలోపే ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేయాలి.. అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి.. నిర్లక్ష్యానికి బాధ్యత వహించాల్సిన వారు స్పందించాలి...!దుర్గమ్మ నవరాత్రులు భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగాలంటే మాటలు కాదు.. తక్షణ చర్యలు కావాలని మణుగూరు ప్రజలు కోరుతున్నారు.

# హుజూరాబాద్ లో అదుపుతప్పి కారు బోల్తా

(ప్రజా సీమ )

:



కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలోని వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున వివేకానంద విగ్రహం వద్ద వేగంగా వస్తున్న క్రెటా కార్ అదుపుతప్పి బోల్తా పడింది జమ్మికుంటకు చెందిన ఐదుగురు యువకులు వరంగల్ వెళుతుండగా వివేకానంద విగ్రహం వద్ద వేగంగా వస్తూ ో విద్యుత్ పోలు చెట్టు విరిగిపోగా ఎదురుగా ఉన్న పోచయ్య హోటల్ ముందు కారు బోల్తా పడింది ఈ ప్రమాదంలో కారు ధ్వంసం కాగా అందులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు ఏఎస్ఐ కమల సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు




# సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి.

(ప్రజా సీమ )



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఆర్ జి 1 సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహి ంచనున్నట్లు అధికార ప్రతినిధి నలివెల్లి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రముఖ పేస్ హాస్పిటల్స్ కు చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఈ శిబిరంలో సేవలందించనున్నారు. న్యూరా లజీ, యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొంటారు అని పేర్కొన్నారు.ఈ శిబిరంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సిపిఆర్ఎంఎస్,-ఎన్ ఈ,కార్డు కలిగిన పదవీ విరమణ పొందిన ఉద్యోగులు మరియు వారి జీవిత భాగస్వాములు వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అర్హులు.వైద్య శిబిరానికి హాజరు కావాలనుకునే లబ్ధిదారులు ఈనెల 8వ తేదీ నుండి రామగుండం ఏరియా ఆసుపత్రిలో ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికే వైద్యుల వద్ద సంప్రదింపులు కల్పించబడతాయని తెలిపారు. కావున ఆర్జీ రీజియన్ లోని అన్ని గనులు, విభాగాలలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహబూబాబాద్‌కు 'సీసీ' రక్షణ ఏది?

నేలచూపులు చూస్తున్న నిఘా నేత్రాలు!

అసలే లేని సీసీ కెమెరాల వ్యవస్థ

నూతన జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రాకపోకలు

అదనుగా భావిస్తున్న అసంఘటిత శక్తులు

దొంగతనాలు, కొట్లాటలు, మహిళలపై వేధింపులకు చెక్ పడేది ఎలా?

బతుకమ్మ పండుగ వేళ పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ ప్రజల డిమాండ్

(ప్రజా సీమ )

మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా అవతరించిన తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతోంది. జిల్లా కేంద్రం కావడంతో ప్రతినిత్యం చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి వేలాది మంది ప్రజలు,వ్యాపారులు, విద్యార్థులు వివిధ పనుల నిమిత్తం పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే, ఇంతగా జనసముద్రం పెరుగుతున్నా పట్టణంలో భద్రతా వ్యవస్థ మాత్రం నామమాత్రంగానే ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.నేరాల అదుపునకు, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత కీలకమైన సీసీ (సీసీటీవీ) కెమెరాల నిఘా వ్యవస్థమహబూబాబాద్‌లో పూర్తిగా పడకేసింది.

### నేలచూపులు' చూస్తున్న కెమెరాలు -- నిఘా వ్యవస్థ నిర్వీర్యం

పట్టణంలో ఉన్న అరకొర సీసీ కెమెరాల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. కొన్ని ముఖ్యమైన జంక్షన్లలో అమర్చిన కెమెరాలు వైరింగ్ తెగిపోయి, కనెక్టర్లు ఊడిపోయి, సగం విరిగిపోయి "నేలచూపులు" చూస్తున్నాయి. మరికొన్ని చోట్ల వైర్లు వేలాడుతూ కేవలం షోకేస్ బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో నిర్వహణ కరువై ఇవి నామరూపాల్లేకుండా పోతున్నాయి. ఇక పట్టణంలోని అనేక కీలకమైన వీధులు, రద్దీ ప్రాంతాలు మరియు కొత్తగా వెలిసిన కాలనీలలో అసలు సీసీ కెమెరాల వ్యవస్థే లేకపోవడం గమనార్హం.

### ఎవరు సాధువో... ఎవరు దొంగో తెలవని పరిస్థితి

రోజువారీ రాకపోకలు పెరగడాన్ని ఆసరాగా చేసుకుని అపరిచిత వ్యక్తులు, అసంఘటిత శక్తులు పట్టణంలో అక్రమాలకు తెరలేపు తున్నారు. వేలమంది తిరిగే ప్రాంతాల్లో ఎవరు



సాధువో... ఎవరు దొంగో గుర్తించడం పోలీసు శాఖకు సవాలుగా మారింది.గొడవలు, కొట్లాటలు: నిఘా లేకపోవడంతో ఆకతాయిలు, పోకిరీ మూకలు చిన్న విషయాలకే గ్రూపులుగా విడిపోయి వీధుల్లో కొట్లాటలకు దిగుతున్నారు.

### చోరీలు అక్రమాలు

ఇళ్లలో, దుకాణాల్లో దొంగతనాలు జరుగుతున్నా, నేరం చేసిన తర్వాత నేరస్థులు ఏ వైపు పారిపోయారో తెలుసుకోవడానికి పోలీసులకు ఎలాంటి సీసీ ఫుటేజీ ఆధారాలు దొరకడం లేదు.

### మహిళల భద్రతకు ముప్పు -- బతుకమ్మ వేడుకల వేళ ఆందోళన

జిల్లా కేంద్రంలో కళాశాల విద్యార్థినులు, మహిళల రాకపోకలు అధికంగా ఉంటాయి. బస్ స్టేషన్, రైల్వే స్టేషన్, మార్కెట్ ప్రాంతాల్లో అసంఘటిత మూకలు మహిళలను వేధించడం, కించఎప్రతీక అయిన బతుకమ్మ పండుగ సమీపిస్తున్న తరుణంలో వేలాది మంది మహిళలు అర్ధరాత్రి వరకు వీధుల్లో, చెరువు ఘాట్ల వద్ద వేడుకల్లో పాల్గొంటారు. ఇటువంటి సమయంలో సీసీ కెమెరాలు పనిచేయకపోతే ఆడపడుచుల రక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డాక్టర్లకు స్టైఫండ్ రూ.30 వేలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్

జూనియర్ డాక్టర్ల సమ్మెకు మద్దతు

(ప్రజా సీమ )

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు తమ హక్కుల సాధన కోసం చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జూనియర్ డాక్టర్లకు రూ.30 వేల స్టైఫండ్ చెల్లించాలని, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డాక్టర్ల మధ్య విభజించి పాలించడం సరికాదని, వెంటనే ప్రభుత్వం డాక్టర్లను చర్చలకు పిలిచి సమస్య పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.ఆయన వెంట డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి ఉన్నారు.



ప్రజాసీమ

# శ్రీచైతన్యలో ముందస్తు దసరా సంబరాలు

- సంప్రాదాయ వేషధారణలతో విధ్యార్థులు
- వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో విధ్యార్థులు వివిధ సంప్రాదాయ వేషధారణలతో అలరించారు. వివిధ పాత్రలను ప్రతిబింబించేలా విధ్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అలాగే కరస్పాండెంట్ బంగ్రెడ్డి చక్రపాణి రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని విధ్యార్థుల ప్రదర్శనలు తిలకించి, ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటామని, విధ్యార్థులు పండుగల ప్రాధాన్యతను తెలుసుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా తమలోని ప్రతిభను, సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చేతన్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

- ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల్లో ఇవీఎం బదులు బ్యాలెట్ పేపర్ ఉపయోగించాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణ వాయువు.. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షపాతంగా జరిగినప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల సంఘంలో ఉన్న ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కారణంగా దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షపాతంగా జరగడం లేదన్నారు. ఓటర్ల జాబితాలు తప్పుల తడకలుగా ఉంటున్నాయని, ప్రధాన ఎన్నికల అధికారి స్వతంత్రంగా వ్యవహరించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ చేతిలో కీలుబొమ్మగా తయారైనట్లు మండిపడ్డారు. దీంతో విశ్వసనీయత పూర్తిగా కోల్పోయారన్నారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజీనామా చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే ఇవీలం బదులు బ్యాలెట్ పేపర్ ల ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేష్, వేమయ్య, బద్రీ, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన ఆహారంతోనే ఆనందమయ జీవితం

కందరాడ గీతమ్ స్కూల్‌లో 'హెల్తీ బైట్స్.. హ్యాపీ లైఫ్' పోటీలు

**పిఠాపురం : (ప్రజా సీమ )**

విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు పిఠాపురం నియోజకవర్గం కొత్త కందరాడలోని గీతమ్ స్కూల్‌లో 'హెల్తీ బైట్స్.. హ్యాపీ లైఫ్' పేరుతో ఆరోగ్యకరమైన ఆహార పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటి నుంచి తయారు చేసి తీసుకొచ్చిన చిరుధాన్యాలు, పండ్లు, కూరగాయలు, మొలకలు, డ్రైఫ్రూట్స్‌తో కూడిన పోషక విలువలున్న ఆహార పదార్థాలను ప్రదర్శించారు. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ, పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తమ ప్రదర్శనల ద్వారా సందేశమిచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బండి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు బండి జ్యోతి మాట్లాడుతూ.. నేటి పిల్లలు ఫాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఇంటి భోజనం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# గొల్లప్రోలు పురపాలక సంఘం అభివృద్ధికి రూ. 16 కోట్ల 'హామ్' నిధులు మంజూరు:

## యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని అధికారుల ఆదేశం

**గొల్లప్రోలు: (ప్రజా సీమ )**




గొల్లప్రోలు పురపాలక సంఘాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన కృషితో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ గ్రాంట్ 16 కోట్ల రూపాయల భారీ నిధులు ముంజూరయ్యాయి. ఈ నిధులకు సంబంధించిన టెండరు ప్రక్రియ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయింది రోడ్ల నిర్మాణం, మరమ్మతులు: రూ. 9.68 కోట్లు నూతన మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్: రూ. 2.83 కోట్లు రెండు అత్యాధునిక పార్కుల అభివృద్ధి: రూ. 3.00 కోట్లు సెంట్రల్ మీడియన్ (రోడ్ డివైడర్లు, లైటింగ్): రూ. 1.66 కోట్లు15 ఏళ్ల నిరీక్షణకు తెర:సుమారు ఐదు నెలల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మరియు కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులైన శ్రీ పి. నారాయణ గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయ భవనాన్ని సందర్శించారు. గొల్లప్రోలు పంచాయతీ నుండి పురపాలక సంఘంగా పదోన్నతి చెంది 15 సంవత్సరాలు గడుస్తున్నా.. నేటికీ సరైన మున్సిపల్ కార్యాలయ భవనం లేకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ నిధులను విడుదల చేయించారు. టెండర్లు కూడా పూర్తి కావడంతో, మంజూరైన అన్ని పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి, అత్యంత త్వరితగతిన పూర్తి చేయాలని ఉన్నతాధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ నిధుల విడుదలతో గొల్లప్రోలు పట్టణ రూపురేఖలు మారనున్నాయని స్థానిక ప్రజలు, జనసేన-కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి అనూహ్య స్పందన

- అధిక సంఖ్యలో హాజరైన సంతానం లేని దంపతులు
- హాజరైన ప్రముఖ వైద్యులు చింతంరెడ్డి ఉమాదేవి,అర్చన కార్తీక్





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,విజయభారతి పాఠశాల పక్కన గల ఉమాదేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో సంతాన సాఫల్య సమస్యలపై శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చింతంరెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెంగళూరులో ప్రఖ్యాతి గాంచిన గైనకాలజిస్ట్ డాక్టర్ అర్చన కార్తీక్ (ఎంబీబీఎస్,డిజిఓ,డి.ఎన్.బి,ఎఫ్ఆర్ఎం, ఎఫ్ఐసిఓజి,ఐవీఎఫ్ స్పెషలిస్ట్) పాల్గొని సంతానం లేని దంపతులకు పరీక్షలు నిర్వహి ంచడం జరిగిందన్నారు. దీర్ఘకాలంగా సంతానం పొందని దంపతులు,40 సంవత్సరాలు దాటిన వారు,ట్యూబ్స్ మూసుకుపోయిన వారు,తరచుగా గర్భస్రావం అయ్యేవారు, పురుషుల్లో వీర్యకణాల లోపం ఉన్నవారు,అలాగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అనంతరం తిరిగి గర్భధారణ కోసం ప్రయత్నిస్తున్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు సలహాలు అందజే యడం జరిగిందన్నారు.ఓపి, స్కానింగ్,పురుషులకు ఉచిత వీర్య పరీక్షలు ఉచితంగా చేయబడ్డాయన్నారు.ఇందులో భాగ ంగా ఐయుఐ,ఐవిఎఫ్, ఐసిఎస్ఐ,ఐఎంఎస్ఐ వంటి సంతాన సాఫల్య చికిత్సలకు సంబంధించిన వైద్య సలహాలు అందించినట్లు తెలిపారు.ఉచిత సంతాన సాఫల్య శిబిరానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందన్నారు .గతంలో సంతానం లేని దంపత ులు తిరుపతి,చెన్నై,హైదరాబాద్,బెంగళూరు వంటి నగరాలకు వెళ్లి పరీక్షలు,చికిత్సలు చేయించుకునే వారన్నారు.ఇప్పుడు మదనపల్లి,అన్నమయ్య జిల్లాలో సంతానం లేని వారికి ఆ ఇబ్బంది లేదన్నారు.ప్రస్తుతం మదనపల్లి ఉమాదేవి ఆసుపత్రిలో తరచుగా ఉచిత సంతాన సాఫల్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు.ప్రజలకు అతి తక్కువ ఖర్చులతోనే పిల్లలు సంతానం పొందే వెసలుబాటు కల్పిస్తున్నామని డాక్టర్ చింతంరెడ్డి ఉమాదేవి స్పష్టం చేశారు.

# విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్ 2కే

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులు





మదనపల్లె (ప్రజా సీమ) :

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ మీట్ 2026లో భాగంగా శుక్రవారం అంగళ్ళులోని విశ్వం పాఠశాల,అంగళ్ళు గ్రామం నుండి పాఠశాల ప్రవేశ ద్వారం వరకు 2 కిలోమీటర్ల దూరం ఒక భారీ 2కే మారథాన్‌ను నిర్వహించింది.ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉదయం 6.30 గంటలకు అంగళ్ళులో ఈ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.విద్యార్థులు ఫిట్‌నెస్ మరియు ఆరోగ్యంపై నినాదాలు చేస్తూ,ఎంతో ఉత్సాహంతో శక్తివంతంగా పరుగెత్తి స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించారు.ఈ కార్యక్రమానికి విశ్వం విద్యాసంస్థల డైనమిక్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు.తన స్ఫూర్తిదాయక ప్రసంగంతో చైర్మన్ ఆరోగ్యకరమైన శరీరం ఆరోగ్యకరమైన మనస్సుకు దారితీస్తుంది.విశ్వంలో విద్య అంటే కేవలం పుస్తకాలు చదవడం మాత్రమే కాదు,క్రీడల ద్వారా వ్యక్తిత్వాన్ని,శారీరక సామర్థ్యాన్ని మరియు జట్టు స్ఫూర్తిని పెంపొందించడమన్నారు.ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరినీ అభినందించి,కార్యక్రమాన్ని క్రమపద్ధతిలో నిర్వహించిన శారీరక విద్యావిభాగాన్ని ప్రశంసించారు.ఈ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదివేడు పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ సి.మధురామచంద్రుడు కురబలకోట మండల విద్యాధికారి కె.ద్వారకానాథ్ రెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విశ్వం విద్యార్థుల క్రమశిక్షణను ప్రశంసించారు.ఒత్తిడిని తగ్గించడంలో,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో క్రీడల ప్రాముఖ్యత గురించి వివరించారు.గ్రామీణ విద్యార్థులలో శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించే 2కే పరుగును నిర్వహించినందుకు ఎంఈఓ ద్వారకానాథ్ రెడ్డి యాజమాన్యాన్ని అభినందించారు.ఇదే రోజు పాఠశాల అసెంబ్లీ మైదానంలో హౌస్ వారీగా ఫలితాల ప్రకటన అత్యంత ఆసక్తిగా ఎదురుచూసిన ఘట్టమన్నారు.మారథాన్‌లో విద్యార్థులు సాధించిన మొత్తం పాయింట్ల ఆధారంగా మొదటి స్థానం,మహాత్మా హౌస్ అద్భుతమైన ప్రదర్శనతో ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది.రెండవ స్థానం,ఏపీజే హౌస్,హోరాహోరీ పోరులో రెండవ స్థానాన్ని దక్కించుకుంది.3వ స్థానం,నైటింగేల్ హౌస్ మరియు ధ్యాన్‌చంద్ హౌస్ సంయుక్తంగా మూడవ స్థానాన్ని పంచుకున్నాయి.విజేతలను విద్యార్థులందరూ ఉత్సాహపరిచారు.ఛైర్మన్ మరియు ముఖ్య అతిథులు విజేతలను అభినందించి,హౌస్ జెండాలను అందజేశారు.ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా మలిచినందుకు ఆమె ఛైర్మన్‌కు,ముఖ్య అతిథులకు,భద్రత కల్పించిన పోలీస్ విభాగానికి,పిఇటిలకు,సిబ్బందికి,తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే మూడు రోజులపాటు వివిధ ఆటలు మరియు అథ్లెటిక్ ఈవెంట్లతో ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ మీట్ కొనసాగుతుందని కూడా ఆమె ప్రకటించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీచేసిన: ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడు కాకర్ల చంద్రశేఖర్ నాయుడు పాల్గొని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు.పీవీజీ పల్లి పంచాయతీ జీవన్ నాయుడు నగర్‌కు చెందిన సాలిబండ్ల వెంకట నరసరాజుకు రూ.41,084, దేగలవారిపల్లికి చెందిన దేగల ప్రభాకర్‌కు రూ.25,000, రామసముద్రం పంచాయతీ కొట్టాలపల్లికి చెందిన లింగుట్ల భాగ్యలక్ష్మికి రూ.37,724, రంపవారిపల్లికి చెందిన సింగనమల విజయలక్ష్మికి రూ.64,100, గ్రామసముద్రం అరుంధతివారికి చెందిన గంధం శెట్టి మోక్షజ్ఞాన సింహకు రూ.1,33,494, అనంతయ్యగారిపల్లికి చెందిన పసుపులేటి రాజమ్మకు రూ.65,000, గారాలమడుగు హరిజనవాడకు చెందిన మైలపూరి చాముండేశ్వరికి రూ.61,572, వత్తలూరు గోలవారిపల్లికి చెందిన వీసం సుబ్రహ్మణ్యం రెడ్డికి రూ.40,509, ఈడిగపల్లికి చెందిన గండికోట కృష్ణయ్యకు రూ.30,786, అన్నాసముద్రానికి చెందిన చిట్టెం ఆదినారా యణకు రూ.51,884, కోపూరు వెంకట సుబ్బమ్మకు రూ.31,544, తిప్పాయిపల్లికి చెందిన పోలి చిన్నయ్యకు రూ.75,679, సాదువారిపల్లికి చెందిన వేముల వెంకటసుబ్బమ్మకు రూ.25,541 చొప్పున చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కేతు రజినీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పోలూరు కృష్ణమ నాయుడు, లింగుట్ల వెంకట రమణ నాయుడు, క్లస్టర్ ఇన్చార్జ ముద్దా సుభాష్ రెడ్డి, ముద్దా సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, మనోహర్ నాయుడు, అశోక్, బలరాం నాయుడు,



లక్ష్మీకర్ రెడ్డి, పోలి రామచంద్రారెడ్డి, ఆకేపాటి రమణారెడ్డి, తిప్పాయపల్లి భార్గవ్, నాగరాజు యాదవ్, కాకర్ల ప్రభాకర్ రావు, నీలి ఈశ్వరయ్య తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలపై ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు వినతిపత్రం

## కనీస వేతనం రూ.32,000 ఇవ్వాలని డిమాండ్

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ రాష్ట్ర సమితి పిలుపు మేరకు రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ గారికి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చైర్మన్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి గారికి అంగన్వాడీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల సరోజనమ్మ, కోడూరు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు, కార్యదర్శి మాదరాజు, గంగాధర్ దాసరి జయచంద్ర, నాయకులు జె. జయలక్ష్మి, పి. రత్నమ్మ తదితరులు రైల్వే కోడూరులోని ముక్క వారి పల్లి కార్యాలయంలో వారిని కలిసి ఈ వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడీ సమస్యలపై స్పందించి, మీ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటుందని వారు హామీ ఇచ్చారు.అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల ప్రధాన డిమాండ్లు:అంగన్వాడీ వర్కర్లను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలికనీస వేతనం రూ.32,000 ఇవ్వాలిసుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజిటీ అమలు చేయాలిసర్వీసును బట్టి ప్రమోషన్లు ఇవ్వాలి, వేతనాలు పెంచాలిఅంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలిపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలిపని భారాన్ని తగ్గించి మౌలిక సదుపాయాలు కల్పించాలి అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారం నాణ్యత కలిగిన సరుకులను అందించాలి





ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రత్యూష హైస్కూల్‌లో వైభవంగా ముందస్తు దసరా సంబరాలు

## విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో కోలాహలం

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్**

విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకుని పుల్లంపేట శ్రీ ప్రత్యూష హైస్కూల్‌లో ముందస్తు దసరా సంబరాలను అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణం పండుగ శోభతో అలరారింది.ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గాదేవి విశిష్టతను తెలిపే విద్యార్థుల నృత్యాలు, రూపకాలు మరియు ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ నూకల రాధ మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ అని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు మార్గాలను వీడి, క్రమశిక్షణ, ధర్మం మరియు మంచి మార్గంలో ప్రయాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పండుగ సందర్భంగా అందరూ సంతోషంగా, ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. పండుగ వాతావరణం పాఠశాలలో సందడి నింపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి.వి. రాజశేఖర్, హెడ్‌మాస్టర్ గంజి నరసింహులు, ఇన్‌చార్జిలు నూకల రాధ, వాకచర్ల రవీంద్రబాబు, ఉపాధ్యాయురాళ్లు ఆవని, మౌనిక, నవనీత, వేంకటేశ్వరి



మొదలగు సిబ్బంది మరియు విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో సంప్రదాయ విలువలు, సంస్కృతి పట్ల అభిమానాన్ని పెంచడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# ఐలు జాతీయ అధ్యక్షుడి నివాసంపై దాడి

## పిఠాపురంలో న్యాయవాదుల నిరసన

**పిఠాపురం : (ప్రజా సీమ )**





ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) అఖిల భారత అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్ బికాష్ రంజన్ భట్టాచార్య కోల్‌కతాలోని నివాసంపై జరిగిన దాడిని నిరసిస్తూ శుక్రవారం ఐలు పిఠాపురం యూనిట్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు గుదిమెళ్ల శ్రీభాస్కరాచార్యులు మాట్లాడుతూ.. భట్టాచార్య నివాసంపై దాడిని ఐలు తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దుండగులు బాటిళ్లు విసిరి కిటికీ అద్దాలు పగులగొట్టడంతో పాటు సీసీటీవీ కెమెరాను ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నవారిని భయభ్రాంతులకు గురిచేసే చర్యగా అభివర్ణించారు. న్యాయవాదులు స్వతంత్రంగా తమ వృత్తిని నిర్వహించే హక్కుకు ఇటువంటి ఘటనలు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు.పిఠాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు మాట్లాడుతూ.. సీఈసీ, డీసెంట్‌పై తన అభిప్రాయాలను వెల్లడిస్తున్న ఐలు జాతీయ అధ్యక్షుడి నివాసంపై దాడి చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడం పౌరుల హక్కు అని, ఆ హక్కును కాలరాయడం సరికాదని పేర్కొన్నారు. ఇటువంటి దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐలు పిఠాపురం యూనిట్ అధ్యక్షుడు రావుల రమణారావు, గౌరవాధ్యక్షుడు పార్థసారథి, కోశాధికారి దాసరి రమేష్‌బాబు, న్యాయవాదులు జి.పి.వి. సత్యనారాయణ, బ్రహ్మాజీ, బోనం లక్ష్మి, గుబ్బల విక్టర్ పాల్, వేలంగి వెంకటేష్, ప్రకాశరావు, ఎన్. కృష్ణవీణ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ముగిసింది

## - ప్రజలు అపోహలు పడాల్సిన అవసరం లేదు

## - తెలుగుదేశం నేత కె.సుకుమార్ బాబు స్పష్టం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని,దీనిపై ప్రజలు అపోహలు పడాల్సిన అవసరం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు,విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు పేర్కొన్నారు.శుక్రవారం పుంగనూరు పట్టణం,హైస్కూల్ వీధి నందు సర్ ప్రక్రియపై బీఎల్ఓ సాయి ప్రసన్నతో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ రెండుచోట్ల ఓటు కలిగిన వారికి ఒకచోట తొలగించడం,మరణించిన వారి ఓట్లను తొలగించి కేంద్ర ఎన్నికల సంఘం (సర్) ప్రక్రియ ద్వారా పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించిందన్నారు.డబుల్ ఎంట్రీ ఓట్ల వల్ల రాజకీయ నేతల తలరాతలు మారిపోతాయని,కేవలం ఒకటి,రెండు ఓట్ల తేడాతో అభ్యర్థులు ఓడిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.సర్ ప్రక్రియతో దేశవ్యాప్తంగా లక్షలాది ఓట్లు తొలగించారని కాంగ్రెస్ పార్టీ,వామపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని,ఇది పూర్తిగా అవాస్తమన్నారు.కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికే అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఏదైనా అంశంపై విమర్శలు చేసేటప్పుడు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలన్నారు.సర్ ప్రక్రియ పకడ్బందీగా,ఎంతో పారదర్శకంగా నిర్వహించారని ఆయన స్పష్టం చేశారు.దీనిపై ప్రజలు,ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఏపీలో కూటమి ప్రభుత్వ నిరంకుశ వైఖరి

## - కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డి సాహెబ్ కు పోలీసుల నోటీసులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీ,విజయవాడలో నిర్వహించే విద్యార్థుల నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా మదనపల్లె టూటౌన్ పోలీసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ కు నోటీసులు జారీ చేశారు.మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఇంటి వద్ద గురువారం రాత్రి,శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు మోహరించారు.శుక్రవారం ఉదయం టూటౌన్ పోలీసు స్టేషనుకు పిలిపించారు.నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా అడ్డుకునే చర్యల్లో భాగంగా పోలీసులు నోటీసులు జారీ చేశారు.ఈ ఘటనపై యూత్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.శరత్ కుమార్ రెడ్డి,సిపిఐ మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు టూటౌన్ పోలీసు స్టేషనుకు వెళ్లి పోలీసుల తీరును ప్రశ్నిస్తూ,నిరసన కార్యక్రమాలకు వెళ్లే హక్కును అడ్డుకోవద్దని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం నుంచి తనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడే ఉంచారని ఆయన ఆరోపించారు.ఓటు చోరీ అంశంపై నిరసన తెలిపేందుకు వెళ్తున్న విద్యార్థులు,రాజకీయ నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆయన విమర్శించారు.



# విద్యా, నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యం

## - టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

విద్యతో పాటు మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన భోజనం అందించడమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి వెల్లడించారు. శు క్రవారం జడ్పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని స్మార్ట్ కిచెన్ ని పరిశీలించారు. అలాగే భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో పాటు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన వాటిని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా పిల్లలకు భోజనం అందించడంలో ఆలస్యం చేయకుండా ఇన్ టైమ్ కి భోజనం సరఫరా చేయాలని స్మార్ట్ కిచెన్ సిబ్బందికి సూచించారు. డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారిణి రాజ్యలక్ష్మి చొరవతో స్మార్ట్ కిచెన్ సెంటర్ నిర్వహణపై అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్ ఐజాక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ హరి, ఏపిఎం వెంకటేశ్వర రావు, టిడిపి క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, నాయకులు డక్కారమేష్, జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలో చేరిన అలసాపురం గ్రామస్తులు:

పుంగనూరు ప్రజాసీమ :

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నెక్కుంది పంచాయతీ పెద్ద అలసాపురం చిన్న అలసాపురం గ్రామస్తులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మధుసూదన్ నాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ శమిపతి యాదవ్, నాయకులు మురళీధర్ నాయుడు, సోమల సురేష్, అసూరి బాలాజీ, యదు శేఖర్ నాయుడు, సుహేల్ బాషా, చిన్నా రాయల్, రాజారెడ్డి పాల్గొన్నారు.





# విశ్వంలో స్టార్ఎజైల్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

## - 10 మంది విద్యార్థులకు రూ.5 లక్షల ప్యాకేజీతో ఆఫర్ లెటర్లు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లి సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) విభాగం ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం స్టార్ఎజైల్ ఇంటర్న్షిప్ కమ్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్,కెరీర్ వర్క్షాప్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.బెంగళూరు కు చెందిన స్టార్ ఎజైల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్.ఆర్ చల్లగుళ్ల కృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ డ్రైవ్కు మొత్తం 130 మంది విద్యార్థులు హాజరయ్యారు.2027లో పట్టభద్రులయ్యే విద్యార్థులకు పరిశ్రమ అవసరాలు,డేటా సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ),డెవ్ఆప్స్,ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ మరియు ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో కెరీర్ అవకాశాలను ఆయన వివరించారు.పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాలు,ప్రాజెక్టుల ద్వారా అనుభవం,రెజ్యూమే తయారీ,లింక్డ్ఇన్ ప్రొఫైల్ మరియు మాక్ ఇంటర్వ్యూల ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రీ-ప్లేస్మెంట్ టాక్,కెరీర్ వర్క్షాప్,ఆప్టిట్యూడ్ పరీక్షలు మరియు 3-4 నెలల స్కిల్ డెవలప్మెంట్/ఇంటర్న్షిప్ మోడల్,మైక్రోసాఫ్ట్,ఐఐటీ సర్టిఫికేట్లు మరియు స్టార్ఎజైల్ ఇంటర్న్షిప్ సర్టిఫికేట్ పై అవగాహన కల్పించారు.చివరగా 10 మంది విద్యార్థులు సంవత్సరానికి రూ.5 లక్షల ప్యాకేజీతో ఆఫర్ లెటర్లు పొందారు.ఈ కార్యక్రమంలో విశ్వం గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి,డైరెక్టర్ ఎం.నదితా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ బి.డి.వెంకటరమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుబ్బారెడ్డి,సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఆర్.వసంత సెల్వ కుమార్,ఎఐడిఎస్,సీఎస్,సీఎస్టీ,ఏఐ ఎంఎల్ విభాగాధిపతులు,కో-ఆర్డినేటర్లు,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.







# షామీర్ పర్వీన్ తాజ్ కుమారుని ఆశీర్వదించిన చల్లా!

పుంగనూరు ప్రజాసీమ :

నియోజకవర్గంలోని రొంపిచర్ల లో నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు చల్లా రామచంద్రారెడ్డి స్వగృహమునందురాజంపేట పార్లమెంట్ కార్యదర్శి షామీర్ పర్వీన్ తాజ్ కుమారుని జన్మదిన సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి శుక్రవారం షామీర్ పర్వీన్ తాజ్ కుమారుని చేత కేక్ కట్ చేయించి, ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# పుల్లంపేట మండల కేంద్రంలో నిలిచిన ఆధార్ సేవలు





## మూడు నెలలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు

పుల్లంపేట ప్రజా సీమ న్యూస్ :

పుల్లంపేట మండల ప్రాంగణంలో ఉన్న ఏకైక ఆధార్ సెంటర్ గత మూడు నెలలుగా పనిచేయక పోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పుల్లంపేట సచివాలయంలో ఉన్న ఆధార్ సేవలు ఎప్పుడు పని చేస్తాయో, ఇప్పుడు ఎందుకు పని చేయవో సరైన అవగాహన లేని ప్రజలు మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న ఆధార్ సెంటర్కు వస్తున్నారు. ప్రస్తుతం ఆధార్ సేవలు అందకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోతున్నారు. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యా అధికారి కార్యాలయం, ఉపాధి వెలుగు కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి అన్ని మండల ప్రాంగణంలోనే ఉండడంతో ప్రజలు తరచూ ఇక్కడికి వస్తుంటారు. ఈ సమయంలో ఆధార్ సెంటర్ అన్ని రకాలుగా ఉపయోగకరంగా ఉండేది. ఇప్పుడు అది పని చేయకపోవడం ప్రజల తీవ్ర నిరసనకు గురవుతోంది.ఈ ఆధార్ సెంటర్లో గతంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు నిర్వహించేవారు. అయితే, సెంటర్ రెన్యువల్ ముగిసినందున సేవలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ప్రజలు నిర్వాహకులను అడగగా, అధికారులకు రెన్యువల్ కోసం పంపామని, ఇంకా సర్వర్ అప్డేట్ అవ్వలేదని వారు తెలియజేశారు. ఆధార్ సేవలు నిలిచిపోవడంతో కొత్త ఆధార్ కార్డుల నమోదు, ఆధార్ అప్డేట్, మొబైల్ నంబర్ లింకింగ్, బయోమెట్రిక్ నవీకరణ, చిరునామా మార్పు తదితర అన్ని సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఆధార్ తప్పనిసరి కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, వికలాంగులు, పేద కుటుంబాల ప్రజలు ఎక్కువగా బాధితులవుతున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్ట్యా త్వరగా రెన్యువల్ చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని జిల్లా అధికారులకు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో అధికారులు త్వరగా స్పందించి రెన్యువల్ చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# వైఎస్సార్సీపీలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకం

## - కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

## - వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ వెల్లడి

## - కొత్తపల్లిలో ఘనంగా కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ





4మదనపల్లె (ప్రజా సీమ) :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని,పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల సంక్షేమం,భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ ఎస్.నిసార్ అహ్మద్ అన్నారు.పార్టీ గుర్తింపు కార్డులు కలిగిన కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.మదనపల్లె మండలం,కొత్తపల్లి గ్రామంలో వైకాపా మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.నిసార్ అహ్మద్ హాజరుకాగా,వైఎస్సార్సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల మధ్య ఉంటున్న కార్యకర్తలకు గుర్తింపు,భద్రత కల్పించడం ముఖ్యమన్నారు.పార్టీ జెండాను మోస్తూ,ప్రజల సమస్యలపై పోరాడే కార్యకర్తలకు అండగా నిలవడమే మా లక్ష్యమని,గుర్తింపు కార్డు కార్యకర్తకు పార్టీతో ఉన్న అనుబంధానికి ప్రతీక,దీనితోపాటు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం కార్యకర్తల సంక్షేమానికి ఇచ్చే ప్రాధాన్యతను తెలియజ ేస్తు ందని పేర్కొన్నారు.క్రమశిక్షణ ,ఐక్యత, సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ గుర్తింపుకార్డు గుండెలపైన,పార్టీ పట్ల నిబద్ధత గుండెలోన ఉండాలని,నిఖార్సైన కార్యకర్తలకే గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందని గ్రామాలలోని ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై నిరంతరం గొంతు వినిపించాలన్నారు .రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని కోరారు.మాజీ కౌన్సిలర్ ప్రసాద్ బాబు మాట్లాడుతూ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపునివ్వడం తోపాటు పార్టీ శ్రేణులను క్రమబద్ధీక రించేందుకు దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి.రాఘవ రెడ్డి,నాయకులు శీలం రమేష్,ఈశ్వర్ నాయక్, శంకర్ నాయక్,బయ్యారెడ్డి, యూనస్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి,హబీబ్,ఆటో ఫయాజ్, మాధవ రెడ్డి,సాంబశివా రెడ్డి,సోమ శేఖర్ రెడ్డి,చెన్నకృష్ణ ,మాలేపాడు చలపతి,బ్రీ, నాగమణి ,షేక్ షమ,గ్రామ కమిటీ అధ్యక్షురాలు రేఖ,పి.వాసు ,దయాకర్ రెడ్డి,విజయలక్ష్మి,నవీన్ సాయి,సందీప్ ,రమ ణ,ె వాచ్. రమేశ్, కమలాకర్, బాలకృష్ణ, మాలేపాడు హరి,హరిత, సురేంద్ర, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవితకు తల్లిదండ్రులు బాటలు వేయాలి






## మిట్స్ యూనివర్సిటీలో అట్టహాసంగా టీచర్ అండ్ పేరెంట్స్ మీటింగ్

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో టీచర్ - పేరెంట్స్ మీటింగును శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై ఆసక్తి,శ్రద్ధతో చదువుతూ తమ జీవిత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమాభిమానాలు చూపడంతోపాటు,వారిని సరైన మార్గంలో నడిపిస్తూ క్రమశిక్షణ,బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చేలా చూడాలన్నారు.చెడు వ్యసనాలకు బానిసలై ఎంతోమంది యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,విద్యార్థులు అలాంటి అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు.ప్రతి ఒక్కరికీ జీవితంలో ఒక లక్ష్యాన్ని సాధించాలనే ఆకాంక్ష ఉంటుందని,అయితే ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదల,క్రమశిక్షణ,నిరంతర కృషి అవసరమని తెలిపారు.లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి వెనుకడుగు వేయకుండా,సమస్యలను అధిగమించేందుకు తగిన మార్గాలను అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు.ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా నిరాశ చెందకుండా,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం సాధించడం సాధ్యమవుతుందన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి,వారి ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలన్నారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం,అధ్యాపకుల మార్గదర్శకత్వం విద్యార్థుల విజయానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.విద్యార్థుల విద్యా పురోగతిని తెలుసుకునేందుకు తల్లిదండ్రులు కనీసం నెలకు ఒకసారైనా యూనివర్సిటీని సందర్శించి,తమ పిల్లల తరగతి హాజరు,పరీక్షల్లో పనితీరు,విద్యా ప్రగతిపై సంబంధిత అధ్యాపకులతో చర్చించాలన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన విద్యా సదుపాయాలు యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయని,వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి (ఇంచార్జి) డాక్టర్ ఆర్.నిధ్య,డీన్-స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,మేనేజర్-స్టూడెంట్- పేరెంట్ రిలేషన్స్ కె.ఎం.డి రియాజ్ అలీ,కో-ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణయ్య,అధ్యాపకులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యష్ 'టాక్సిక్'కు మరో షాక్.. రూ.200 కోట్ల ఓటీటీ డీల్‌పై నీలినీడలు




కన్నడ రాకింగ్ స్టార్ యష్‌కు 'కేజీఎఫ్' సిరీస్ ఎలాంటి గుర్తింపును తీసుకొచ్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాలతో దేశవ్యాప్తంగా భారీ అభిమానగణాన్ని సంపాదించుకున్న ఆయన.. తదుపరి చిత్రాల విషయంలో ఎంతో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌తో కలిసి 'టాక్సిక్' అనే భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓటీటీ బిజినెస్‌పై తాజాగా పలు వార్తలు వినిపిస్తున్నాయి. 'టాక్సిక్' సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. యష్ చాలా కాలం తర్వాత హీరోగా నటిస్తున్న సినిమా కావడంతో అభిమానులు ఈ ప్రాజెక్టుపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా విడుదలకు ముందే డిజిటల్ హక్కుల విషయంలో భారీ మొత్తంలో బిజినెస్ జరగనుందనే ప్రచారం సాగింది.ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా డిజిటల్ హక్కులను దక్కించుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. తొలుత ఈ ఒప్పందం విలువ సుమారు రూ.200 కోట్ల వరకు ఉండొచ్చని ప్రచారం జరిగింది. అయితే తాజా ప్రచారం ప్రకారం, సినిమా హక్కుల కోసం మొదట అనుకున్న స్థాయిలో డిమాండ్ లేదని తెలుస్తోంది. రూ.200 కోట్లుగా వినిపించిన ఓటీటీ డీల్ విలువ రూ.30 కోట్లకు తగ్గినట్లు కొన్ని కథనాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, ఈ మొత్తం విషయంలోనూ తుది ఒప్పందం కుదిరిందా లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ వార్తలపై చిత్రబృందం లేదా సంబంధిత ఓటీటీ సంస్థ అధికారిక ప్రకటన చేయలేదు.'కేజీఎఫ్' సినిమాల తర్వాత యష్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించడానికి చాలా సమయం తీసుకున్నారు. చివరకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో 'టాక్సిక్' చిత్రాన్ని ప్రారంభించారు. విభిన్నమైన కథాంశం, భారీ నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఈ సినిమాపై దేశవ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.అయితే సినిమా బాక్సాఫీస్ ఫలితం, ఓటీటీ హక్కుల ఒప్పందం వంటి అంశాలపై వస్తున్న వార్తలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. థియేటర్లలో ఆశించిన ఫలితం రాకపోతే డిజిటల్ హక్కుల విషయంలోనూ నిర్మాతలు అంచనాలను సవరించుకోవాల్సి వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'టాక్సిక్' డిజిటల్ హక్కులను జీ5 దక్కించుకుందనే ప్రచారం ఉన్నప్పటికీ, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, విడుదల తేదీపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు. అలాగే రూ.200 కోట్ల నుంచి రూ.30 కోట్లకు ఒప్పందం విలువ తగ్గిందనే వార్తలను కూడా ధ్రువీకరించే అధికారిక ప్రకటన వెలువడలేదు.

## తనుశ్రీ దత్తా వ్యాఖ్యలపై ఏఐసీడబ్ల్యూఏ ఆగ్రహం.. 'ఈవిల్ డెడ్' వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సినీ సంఘం



బాలీవుడ్ నటి తనుశ్రీ దత్తా చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. నటుడు నానా పటేకర్ మరణంపై ఆమె స్పందిస్తూ ఉపయోగించిన 'ఈవిల్ డెడ్' అనే పదంపై ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐసీడబ్ల్యూఏ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. ఒక వ్యక్తి మరణించిన సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఆ సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏఐసీడబ్ల్యూఏ అధ్యక్షుడు సురేష్ శ్యామలాల్ గుప్తా ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. నానా పటేకర్ మరణవార్తపై తనుశ్రీ దత్తా స్పందిస్తూ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఏఐసీడబ్ల్యూఏ పేర్కొంది. నానా పటేకర్ సినీ రంగానికి చేసిన సేవలను, ఆయనకు లభించిన పద్మశ్రీ పురస్కారాన్ని, 'నామ్ ఫౌండేషన్' ద్వారా రైతు కుటుంబాలకు అందించిన సహాయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఒక వ్యక్తి మరణించినప్పుడు ఆయన కుటుంబం దుఃఖంలో ఉంటుందని, అలాంటి సమయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని సంఘం అభిప్రాయపడినంది. తనుశ్రీ ఉపయోగించిన పదజాలాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి సందర్భాల్లో మాట్లాడేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించింది. నానా పటేకర్ మరణవార్త విన్నానంటూ తనుశ్రీ దత్తా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను పంచుకోగా, అందులో ఆ రోజు లక్నోలో ఓ ముఖ్యమైన కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉందని, దానిపైనే దృష్టి పెట్టాలని భావించానని ఆమె చెప్పుకొచ్చింది. అయితే సాయంత్రానికి మీడియా మొత్తం 'ఈవిల్ డెడ్' అంశంపై దృష్టి పెట్టే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అదే సమయంలో నానా పటేకర్ కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొంది.నానా పటేకర్, తనుశ్రీ దత్తా మధ్య గతంలోనూ వివాదం చోటుచేసుకుంది. 2018లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమా చిత్రీకరణ సమయంలో నానా పటేకర్ తనతో అనుచితంగా ప్రవర్తించారని తనుశ్రీ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలను నానా పటేకర్ ఖండించారు. ఈ వివాదం అప్పట్లో బాలీవుడ్‌లో పెద్ద చర్చకు దారితీసింది. ప్రస్తుతం తనుశ్రీ వ్యాఖ్యలపై ఏఐసీడబ్ల్యూఏ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వెలువడటంతో మరోసారి ఈ ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.

## పవన్ కల్యాణ్ నా చిన్ననాటి క్రష్: ఆనంది



తెలుగు, తమిళ చిత్రాలతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆనంది.. ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. చిన్నప్పటి నుంచి తాను పవన్ కల్యాణ్‌కు పెద్ద అభిమానినని, ఆయనే తన క్రష్ అని ఆమె తన మనసులోని మాటను వెల్లడించారు. తన తాజా చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆనంది మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, మీకు ఇష్టమైన హీరో ఎవరు? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా సమాధానమిచ్చారు. "చిన్నప్పటి నుంచి నాకు పవన్ కల్యాణ్ గారంటే ఎంతో ఇ వాతావరణం నెలకొంటుందని ఆమె వ్యాఖ్యానించారు. వెండితెరపై ఆయన ప్రదర్శించే విలక్షణమైన మ్యానరిజమ్స్, స్టైల్‌ను తాను ఎంతగానో ఇష్టపడతానని తెలిపారు. నటిగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి, తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న తర్వాత కూడా పవన్‌పై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆనంది చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## రామ్ చరణ్ కీలక నిర్ణయం.. బాలీవుడ్ దర్శకుడికి నో చెప్పారా



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన, తన తదుపరి సినిమాల విషయంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. కథల ఎంపిక నుంచి దర్శకుల వరకు ప్రతి విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ బాలీవుడ్ దర్శకుడు చెప్పిన కథకు రామ్ చరణ్ నో చెప్పారంటూ తాజాగా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై పూర్తి క్లారిటీ రావలసి ఉంది.రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కాంబినేషన్‌కు టాలీవుడ్‌లో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడంతో పాటు చరణ్ నటనకు ప్రశంసలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ విజయవంతమైన జోడీ మరోసారి కలిసి పనిచేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాత్కాలికంగా 'ఆర్‌సీ17'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నట్లు సమాచారం. దసరా సందర్భంగా సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.తాజాగా బాలీవుడ్ దర్శకుడు అపూర్వ లఖియా, రామ్ చరణ్‌ను కలిసి ఓ కథ వినిపించారనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే ఆ కథపై చరణ్ ఆసక్తి చూపలేదని, ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తన కెరీర్‌లో కీలకమైన దశలో ఉన్న రామ్ చరణ్, బలమైన కథలు ఉన్న సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆయన నిజంగానే ఈ దర్శకుడి ప్రతిపాదనను తిరస్కరించారా? అందుకు కారణం ఏమిటి? అనే విషయాలపై ఇప్పటివరకు అధికారిక సమాచారం లేదు. రామ్ చరణ్, అపూర్వ లఖియా గతంలో 'జంజీర్' సినిమాతో కలిసి పనిచేశారు. అమితాబ్ బచ్చన్ నటించిన అదే పేరుతో వచ్చిన హిందీ చిత్రానికి రీమేక్‌గా ఈ సినిమా రూపొందింది. తెలుగులో 'తుఫాన్' పేరుతో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించగా, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితం ఆయన కెరీర్‌లో ఓ చేదు అనుభవంగా మిగిలిపోయింది.

## 'హనుమాన్ అంశ్' రివ్యూ.. నీమ్ కరోలీ బాబా జీవితం తెలుగువారిని మెప్పించిందా..?

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న హీరో శర్వానంద్ ఈసారి మాస్ హీరోగా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో ఆయన నటిస్తున్న యాక్షన్ డ్రామా 'భోగి'పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాలోని యాక్షన్‌తో పాటు ఇతర అంశాలను పరిచయం చేయగా.. తాజాగా చిత్రబృందం తొలి పాటను విడుదల చేసింది. 'ఎగిలి వరంగ' పేరుతో వచ్చిన ఈ జానపద గీతం పల్లె జీవనశైలిని, అక్కడి ప్రజల సంస్కృతిని అందంగా ఆవిష్కరిస్తోంది. 'ఎగిలి వరంగ' పాటలో గ్రామీణ జీవితంలోని ఎన్నో కోణాలను చూపించారు. తెల్లవారుజామున పల్లెల్లో మొదలయ్యే సందడి, తమ తమ పనులకు వెళ్లే ప్రజలు, వారి వృత్తులు, కుటుంబాల మధ్య ఉండే అనుబంధాలు వంటి అంశాలను పాటలో పొందుపరిచారు. గ్రామంలోని పెద్దల పట్ల ప్రజలు చూపించే గౌరవం, పటేల్ పట్ల ఉండే మర్యాదను కూడా ఈ గీతం ప్రతిబింబిస్తోంది.పల్లె ప్రజలు తమ కష్టాలను లెక్కచేయకుండా రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యే విధానాన్ని పాటలో సహజంగా చూపించారు. అదే సమయంలో గ్రామీణ సమాజంలో కనిపించే భూస్వామ్య పెత్తనం, అణచివేత వంటి అంశాలనూ కొన్ని దృశ్యాల ద్వారా పరిచయం చేశారు. దీంతో ఈ పాట కేవలం వినోదానికే పరిమితం కాకుండా, సినిమా కథలోని సామాజిక నేపథ్యాన్ని కూడా సూచిస్తోంది. ఈ పాటకు చంద్రబోస్ అందించిన సాహిత్యం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పల్లె వాతావరణానికి తగిన పదాలతో ఆయన పాటకు సహజత్వాన్ని తీసుకొచ్చారు. భీమ్స్ సిసిరోలియో అందించిన సంగీతం జానపద శైలికి మరింత బలాన్ని ఇచ్చింది. నల్గొండ గద్దర్ నర్సన్న, కందుకూరి శంకర్ బాబు, రిలారే గోపాల్ తమ గాత్రాలతో పాటకు ప్రత్యేకమైన జోష్ తీసుకొచ్చారు.ఇక శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ పల్లెటూరి పాత్రలకు తగ్గట్టుగా కనిపిస్తున్నారు. వారి వేషధారణ, పాటలోని గ్రామీణ నేపథ్యం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. మరో కథానాయికగా డింపుల్ హయాతి కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ద్వారా శర్వానంద్ మాస్ ప్రేక్షకులకు మరింత చేరువ కావాలని చూస్తున్నారు. టీజర్ తర్వాత విడుదలైన తొలి పాటతో సంగీత ప్రచారాన్ని ప్రారంభించిన చిత్రబృందం, జానపద గీతం ద్వారా సినిమా ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసింది. 'భోగి' చిత్రం 2026 నవంబర్ 12న థియేటర్లలో విడుదల కానుంది. యాక్షన్, గ్రామీణ నేపథ్యం, సామాజిక అంశాలతో రూ




## నితిన్ కంబ్యాక్‌పై ప్రత్యేక ఫోకస్.. 'అలియాస్ రుక్మిణి' రిలీజ్ డేట్ ఫిక్స్




టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం ఓ మంచి విజయాన్ని అందుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. వరుస పరాజయాల తర్వాత బలమైన కంబ్యాక్ ఇవ్వాలని ప్రయత్నిస్తున్న ఆయన.. తాజాగా 'అలియాస్ రుక్మిణి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో వైష్ణవి చైతన్య కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది.తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. నితిన్‌కు సంబంధించిన ఓ సింపుల్ పోస్టర్‌ను విడుదల చేస్తూ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. డిసెంబర్ 4న 'అలియాస్ రుక్మిణి' చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో నితిన్ అభిమానుల్లో ఈ సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది.ఈ సినిమాతోనైనా నితిన్ తిరిగి విజయాల బాట పడతారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కథల ఎంపికలో కొత్తదనం చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోవాలని చూస్తున్న నితిన్‌కు ఈ చిత్రం ఎలాంటి ఫలితాన్ని అందిస్తుందో చూడాలి. ముఖ్యంగా రొమాంటిక్ కామెడీ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. మరోవైపు, ఈ చిత్రానికి నేచురల్ స్టార్ నాని నిర్మాతగా వ్యవహరిస్తుండటం కూడా సినిమాపై అంచనాలు పెరగడానికి ఒక కారణంగా నిలుస్తోంది. నాని నిర్మాణంలో వస్తున్న ఈ సినిమా నితిన్ కెరీర్‌కు కీలకంగా మారే అవకాశముంది. ఇక విజయ్ బుల్గానిన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.మొత్తానికి, డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న 'అలియాస్ రుక్మిణి' నితిన్‌కు విజయాన్ని అందించి, ఆయన కెరీర్‌లో మరో కీలక మలుపుగా నిలుస్తుందేమో చూడాలి. ఈ సినిమాలో నితిన్ లుక్, పాత్ర స్వభావం చాలా కొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. 'బేబీ' చిత్రంతో యూత్‌ను ఉర్రూతలూగించిన విజయ్ బుల్గానిన్ ఈ సినిమాకు స్వరాలు సమకూరుస్తున్నారు.

## తనికి నేను ఒకే చెప్పేశా..



టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma